వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప శుక్రవారం 17 నవంబరు 2023



## కార్తీకమాసంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**బద్వేలు అర్బన్ , నవంబర్ 16 ప్రభాతవార్త :** కార్తీకమాసం పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బద్వేలు ఆర్టీసీ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ డీఎం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాసంలో భక్తులు పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు ప్రయాణాన్ని సులభం చేసిందన్నారు. ఇందులో భాగంగా పెంచలకోన, శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, తదితర తీర్థక్షేత్రాలకు ఆయా సర్వీసులను బట్టి చార్జీలు ఉంటాయన్నారు.

## ఆలేటివాగులో మృతదేహం



**బి.కొత్తకోట, నవంబర్ 16 ప్రభాతవార్త :** బి.కొత్తకోటలో అనుమానాస్పందగా ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పెద్దతిప్పసముద్రం రోడ్డులోని ఆలేరు వాగులో ఓ మృతదేహం నీటిలో తేలియాడుతుండడాన్ని పాదచారులు, వాహనదారులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్ఐ రామ్మోహన్ సంఘటనా స్థలంకు చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని బయటకు తీయించారు. ఈ మృతదేహం బి.కొత్తకోట వాయులవంకకు చెందిన బాలక్రిష్ణ(38)గా గుర్తించి మృతుని బంధువులకు సమాచారం ఇచ్చారు. బందువులు సంఘటనా స్థలంకు చేరుకొని మంగళవారం సాయంత్రం ఇంటినుంచి వెళ్ళి గురువారం ఉదయం శవమై తేలడంతో భార్య దేవి బోరున విలపించింది. దీంతో పలువురిని కంటతడి పెట్టించారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె కలరు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు పీలేరులో డయల్ యువర్ డీఎం

**పీలేరు,నవంబరు 16 ప్రభాతవార్త:** పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలో ఆర్టీసీ సంస్థ సేవలపై శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం బండ్లకుమార్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు ఆర్టీసీ డిపో కు సంబంధించి బస్సు సేవలుపై ప్రయానికులు డయల్‌యువర్ డీఎం ద్వారా తెలియపరచవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రయాణికులు ఆర్టీసీ సేవలో ఏవైనా లోపాలు, సేవలను మరింత మెరుగుపరిచేందుకు సలహాలు, సూచనలు ఇవ్వవచ్చునన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈకార్యక్రమం ఉంటుందని డీఎం నెంబరు 9959225679 ద్వారా తమ అభిప్రాయాలను తెలియపర్చాలని కోరారు.

## నెడ్‌క్యాప్ డైరెక్టర్ సహకారంతో సోలార్ లైట్లు



**కేవి.పల్లె, నవంబరు 16 ప్రభాతవార్త:** స్థానిక కస్తూరిభా గురుకుల పాఠశాల, పోలీసు స్టేషన్ కేవి.పల్లెలలో నెడ్‌క్యాప్ డైరెక్టర్ సుగుణమ్మ 10 సోలార్ లైట్లను గురువారం అందజేశారు. ఈసందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం చేస్తున్న మంచిని తెలియజేస్తూ జగనన్న సహకారంతో కస్తూరిభా గురుకుల పాఠశాల, కేవి.పల్లె పోలీసు స్టేషన్, వాల్మీకిపురం మండలంలోని పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటుచేశామన్నారు. ఈలైట్లను నెడ్‌క్యాప్ జిల్లా మేనేజరు ప్రభాకర్‌నాయుడు వారి బందం పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కేవి.పల్లె వైసీపీ నాయకులు జయరామచంద్రయ్య, మల్లు శ్రీనివాసులురెడ్డి, కోర్టు సుబ్బారెడ్డి, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**బి.కొత్తకోట, నవంబరు 16, ప్రభాతవార్త:** బి.కొత్తకోట మండలం గోళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మానవతా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడా, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేటి సమాజంలో స్త్రీ పాత్రపై వ్యాసరచన పోటీలు మరియు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కాంతారావు ఆధ్వర్యంలో వీటిని నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మానవతా సంస్థ ప్రతినిధులు కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, మనోజ్‌రెడ్డిలు రూ.4700 విలువైన మెమెంటోలు, రూ.500 నగదు బహుమతి విజేతలకు అందజేశారు. అనంతరం హెడ్మాస్టర్ కాంతారావు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడా మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించిన మానవతా సంస్థ ప్రతినిధులు ఆదర్శపాయులని కొనియాడారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ సభ్యులను హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు.

## దేశం పట్ల ప్రతి విద్యార్థి భక్తి కలిగి ఉండాలి




**కడప కార్పొరేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు బోధించే పాఠాలు విద్యార్థులు శ్రద్ధగా బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలి. ఆటలలో కూడా రాణించాలి. ప్రతి విద్యార్థి దేశం పట్ల భక్తి భావం కలిగి ఉండాలని హెడ్‌మాస్టర్ బి.సరోజాదేవిలు అన్నారు. ఖాజీపేట మండలం పత్తూరులోని ఫరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఉపాధ్యాయురాలు నూర్జహాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసులు సమర్థవంతంగా పని చేయాలి



**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలో పోలీసులు సమర్థవంతంగా పని చేయాలని ప్రజలకు పోలలీసులు భరోసా ఉండాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు పోలీసు అధికారులను ఆదేశించారు. రాయచోటి పట్టణం జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలలీసు స్టేషన్ వారీగా గ్రీన్ మరియు నాన్ గ్రీన్ మరియు రోడ్డు ప్రమాదాల కేసులను సమీక్షించారు. ప్రజలు భద్రతా భావం, భరోసాతో జీవించేలా పోలీసులుండాలని సమర్థవంతంగా పని చేయాలన్నారు. పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అయోధ్య శ్రీరాముని అక్షింతలు మదనపల్లెకు రాక

**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :** మదనపల్లెలోని శ్రీవారినగర్‌లో వెలసిన శ్రీ అభయ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానంకు నేడు ఉదయం 9.30గంటలకు అయోధ్య శ్రీరాముని అక్షింతలు చేరనున్నట్లు ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి తెలిపారు. ఐదు దశాబ్దాల నాటి కళ అయోధ్య శ్రీరామ ందిరం నిర్మించుకోవడం పవిత్రమైన అక్షింతలు మదనపల్లెకు ఆర్టీసి బస్టాండు నుంచి చిత్తూరు బస్టాండు, బెంగుళూరు బస్టాండు మీదుగా రింగ్‌రోడ్డులోని చౌడేశ్వరీ కళ్యాణ మండపం వద్దకు రావడం జరుగుతుందన్నారు. అనంతరం మంగళ వాయిద్యాలతో భజన బృందాలతో అనపగుట్టలోని శ్రీవారినగర్‌లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానంకు చేరుకొంటాయని ఆయన తెలిపారు. కావున భక్తాదులు అందరూ పాల్గొనాలని సూచించారు.

# పెనగలూరు, చిట్వేలి మండలాలకు సోమశిల వెనుకజలాలు

### పెనగలూరు ఎత్తిపోతల పథకానికి రూ.215 కోట్లు నిధులు మంజూరు

### 18 చెరువుల పరిధిలో 10 వేల ఎకరాలకు సాగునీరు



**రాజంపేట అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త** ఉమ్మడి కడపజిల్లాలో 105 గ్రామాలను ముంచిన సోమశిల ప్రాజెక్టు మొదటిసారిగా 2 మండలాలకు ప్రయోజనకరంగా మారనుంది. రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కృషితో సోమశిల వెనుకజలాల ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పెనగలూరు, చిట్వేలి మండలాల్లోని చెరువులకు సోమశిల వెనుకజలాలను నింపే బృహత్తర పథకానికి 215.25 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ పరిపాలన పరమైన ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారం రాష్ట్ర జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ నుంచి జిల్లా అధికారులకు సమాచారం అందింది. ఈ పథకం వివరాల్లోకి వెళితే... పెనగలూరు మండలం సరిహద్దులోనే నందలూరు మండల పరిధిలోని చుక్కాయపల్లె, చాపలవారిపల్లె గ్రామాలను సోమశిల వెనుకజలాలు ముంచెత్తుతాయి. దీంతో ఆ రెండు గ్రామాల సమీపం నుంచే సోమశిల వెనుకజలాలను ఎత్తిపోయడం ద్వారా శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారంపై మాజీ ఎమ్మెల్యే ప్రభావతమ్మ దృష్టి సారించారు. ఎమ్మెల్యే కొరముట్లతో కలిసి చర్చించారు. ఈ పథకం సాకారమైతే 2 మండలాల ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని భావించారు. వెంటనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ప్రభావతమ్మ, రైల్వేకోడూరు ఎమ్మెల్యే, రాష్ట్ర స్కిల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిలు తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సోమశిల వెనుకజలాల ఎత్తిపోతల పథకం కార్యచరణకు ముందడుగు పడింది. జలవనరులశాఖ అధికారులు చుక్కాయపల్లె, చాపలవారిపల్లె నుంచి 2 మండలాల పరిధిలోని 18 చెరువులకు నీరు నింపాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వెనుకజలాల పథకంలో భాగంగా చుక్కాయపల్లె సమీపంలో పంప్‌హౌస్ ఏర్పాటు చేసి నీటిని ఎత్తిపోస్తారు. అక్కడి నుంచి గ్రావిటి ద్వారా భారీ పైపులైన్‌తో పెనగలూరు మండలంలోని సింగనమల చెరువు నుంచి ఎల్లమరాజుచెరువు వరకు చెరువులన్నింటికి నీరు నింపుతారు. ఈ 18 చెరువుల కింద సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టు ఉందని జలవనరులశాఖ రైల్వేకోడూరు డిఇఇ చెంగల్‌రాయుడు 'వార్త'కు తెలిపారు. ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకానికి పరిపాలనపరమైన ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో త్వరలోనే టెండర్లు పిలిచే అవకాశం కూడా ఉంది.

# అన్ని వర్గాలకు మేలు చేయడమే వైసీపీ లక్ష్యం

**బద్వేలుఅర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఆర్థికాభివద్ధితో పాటు అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌ఎడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని దూదేకుల వీధిలోని 7వ వార్డులో మున్సిపాలిటీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, మున్సిపాలిటీ జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి అధ్యక్షతనలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పలువురు విచేసిన నాయకులకు , అధికారులకు 7వవార్డు కౌన్సిలర్ గానుగపెంట సమత, వార్డు ఇన్‌చార్జి రమేష్ బాబులు పలువురు స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో ప్రతి కుటుంబానికి లబ్ది జరగడంతో పాటు ఇళ్లు లేని నిరుపేదలకు గృహాలను అందజేయడం, ముఖ్యంగా పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలంకరణతో పట్టణం అభివృద్ధిలో ముందుకు సాగుతోందన్నారు. ఇదంతా వైసీపీ విజయమేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో లేని అభివృద్ధి వైసీపీ హయాంలో కనిపిస్తోందని ప్రజలు పేర్కొంటున్నారని నవరత్నాలలో భాగంగా అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, తదితర పథకాలతో ప్రజలకు మరింత చేరువైందన్నారు. వైసీపీ నాయకులు గాజులపల్లె కేశవరెడ్డి, అనిల్‌కుమార్‌రాజు, పుత్తా శ్రీరాములు, ఫేమస్ బేకరి షేక్ ఇమామ్ హుసేన్, గొడ్లవీటి చిన్న సుబ్బరాయుడు, రొయ్యల క్రిష్ణ, జి. నాగేంద్ర, నీల ,వంగా చెన్న క్రిష్ణారెడ్డి లతో పాటు కన్వీనర్లు ,గృహసారథులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమావేశానికి రాకుంటే చర్యలు తీసుకుంటాం



కలకడ, నవంబరు 16 ప్రభాతవార్త: మండల సర్వసభ్యసమావేశంకు అవసరమైన మండల అభివద్ధికి సంబంధించి వివరాలు ఆయాశాఖల అధికారులు ముందస్తుగా ఇవ్వకపోతే ఉపేక్షించేది లేదని ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ హెచ్చరించారు. అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.సచివాలయంలోగాని ఏ ఇతర శాఖలలో ఏవైకా కొత్త స్కీమ్స్ ఉంటే ప్రజలకు లబ్ది చేకూరే విషయాలను ప్రజలందరికి తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. మండల సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. మండల సర్వసభ్యసమావేశానికి అధికారులు గైర్హాజరైతే చర్యలు తప్పవని ఎంపీపీ శ్రీదేవి హెచ్చరించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారుల గైర్హాజరు కావడంతో ఆమె హెచ్చరించారు. ఈసమావేశానికి ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, ప్రత్యేక అధికారి గిరిబాబు, సర్పంచిలు రామచంద్ర ప్యారూజాన్, ఎంపీటీసీలు, సుజాత, కష్ణారెడ్డి, ముబారక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి పట్టణ సమస్యల పరిష్కారానికి మోక్షం ఎప్పుడో

**రాయచోటి, నవంబర్16, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని పాలకుల మాటలకు చేతలకు పొంతన ఉండడం లేదు. నిధల వరద పారిస్తామని చేసిన వాగ్దానాలు నెరవేరడం లేదు. క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పరిష్కారం చూపేందుకు నూతలు అధికారులు ముందుకు రావడం లేదు. రాయచోటి మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో నిర్మించిన మురుగు కాలవలే చాలా వరకు నేటికీ కొనసాగుతున్నాయి. వీటికి ఏళ్ళ తరబడి మరమ్మత్తులు లేకపోవడంతో కాలువల రక్షణ గోడలు దెబ్బతినడంతో మురుగంతా రహదారులపైనే పారుతుంది. ఫలితంగా 1.10 లక్షల మంది జనాభా గల పట్టణంలో మురుగు సమస్య ప్రజలను పట్టి పీడిస్తుంది. కే.రామాపురం ప్రధాన రహదారి నుండి ఎన్జీఓ కాలనీకి వెళ్లే దారి మూడు వైపులా నుంచి మురుగు కాలువలు వచ్చి ఒకే కల్వర్టులో నీరు బయటకు వెళ్లాల్సి ఉంది. ఇటీవల కల్వర్టు పూర్తిగా దెబ్బతినడంతో నీరు ఎటూ వెళ్లేందుకు అవకాశం లేక కాలువ దిగువన కాళీ ప్రదేశంలో మురుగు నీరు నిలిచిపోయింది. మురుగు పేరుకుపోయి దోమల బెడదతో రోగాల పాలవుతున్నారని స్థానికులు అధికారులకు తెలిపినా పట్టించుకోక పోవడం గమనార్హం ఇళ్ల నుండి వచ్చే నీరు మురుగు కాలువల ద్వారా బయటకు పోయే పరిస్థితి లేదు. సుమారు 15 ఏళ్ల కిందట నిర్మించిన మురుగు కాలవల సామర్థ్యం తక్కువ కావడంతో ఇళ్ల నుండి వెలువడే నీరు దిగువకు వెళ్లడం లేదు. ఇరుకు కల్వర్టులో తరచూ చెత్తా చెదారం పేరుకు పోతుంది. కొత్తపేట, కొత్తపల్లె కే రామాపురం,ఎన్జీఓ కాలనీ, బోస్ నగర్, ఎస్ఎన్ కాలనీ, ఎగువ ప్రాంతాల నుంచి పల్లపు ప్రదేశాలకు వెళ్ళే కాలువలపై కల్వర్టులు నిర్మించారు. ఎస్ఎన్ కాలనీ నుంచి నీళ్ల ట్యాంకు దిగువ నున్న కల్వర్టు తరచూ మురుగుతో నిండిపోతుండడం సమస్యగా మారింది. కొత్తపేటలోని ప్రధాన కాలువకు అనుసందానంగా ఉన్న పిల్ల కాలువలు కలిసే ప్రదేశంలో ఏర్పాటు చేసిన కల్వర్టులు ఇరుకుగా మారాయి. పాత బస్టాండు సమీపంలోని గాలివీడు రోడ్డు లోని కల్వర్టు తరచూ మూసుకుపోతుంది. కే.రామాపురం రోడ్డు నుండి ఎన్జీఓ కాలనీకి వెళ్లే రహదారిలో మురుగు కాలువపై ఉన్న కల్వర్టు పూర్తిగా మూసుకుపోయింది. ఎన్జీఓ కాలనీ నుండి కే.రామాపురం వేళ్లే రహదారిలో కల్వర్టులు మట్టితో నిండిపోయాయి.మ్యాన్ హోల్స్ నిర్వహణ అద్వానం ప్రధాన రహదారులపై వెళ్లే మురుగు కాలువ దారి మళ్లిపు ప్రదేశాల్లో ఎక్కువగా మ్యాన్ హోల్ ఏర్పాటు చేశారు. వాటిని నెలకు ఒక్కసారి అయినా తొలగించి కాలువలు శుభ్రం చేయకపోవడంతో ఎగువ నుండి వచ్చే చెత్తా చెదారంతో మురుగంతా రహదారిపై చేరుతుంది. కొత్తపేటలో కాలువ పూర్తిగా పూడిపోయింది. ఇక్కడ మురుగు కాలువలు శుభ్రపరచి మ్యాన్ హోల్ ఏర్పాటు చేశారు.భూమికి సమాంతరంగా ఇనుప కమ్మీలు అమర్చకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 15 సంవత్సరాలుగా పూర్తి కనీ రింగ్ రోడ్డు నిర్మాణం జిల్లా కేంద్రమైన రాయచోటిలో ట్రాఫిక్ సమస్యను గుర్తించిన అధికారులు 15ఏళ్ల కిందట రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు. అప్పట్లో నేతల ఒత్తిడితో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం 39కోట్ల రూపాయలు మంజూరు చేసింది. పట్టణ పరిధిలోని ఎటు వెళ్లేందుకు ఐదు కిలోమీటర్ల మేర దూరం ఉండే విధంగా రహదారి నిర్మాణానికి భూసేకరణ చేసి రైతులకు కొంత పరిహారం చెల్లించారు. అనంతరం పనులు మొదలు పెట్టారు. పూర్తయ్యా దశలో కొందరు రైతులు ఇచ్చిన పరిహారం తమకు న్యాయబద్దంగా లేదని కోర్టును ఆశ్రయించారు. దీంతో వవారికి సంబంధించిన స్థలాలను వదలిపెట్టి మిగిలిన పనులు పూర్తి చేశారు.

# భార్యపై అనుమానం పెంచుకున్న భర్త

## - చున్నీతోనే ఉరివేసి హతమార్చన కసాయి భర్త



**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో బుధవారం రాత్రి కట్టుకున్న భార్యనే కడతేర్చాడు ఓ కసాయి భర్త. ఆమెపై అనుమానంతో భర్త గొంతుకు చున్నీతో బిగతించి హత్య చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. రాయచోటి పట్టణం సింగపూర్ వీధిలో నివాసం ఉంటున్న రేవతి, వెంకటరమణలకు 14ఏళ్ల క్రితం వివాహమైంది. భర్త వెంకటరమణ వృత్తి రీత్యా భవన కార్మికుడు. ఆమె ఇంటి వద్దనే ఉంటూ వీరి దాంపత్య జీవితం సజావుగా సాగేది. వీరికి ఇద్దరు కుమార్తెలతో పాటు ఒక కొడుకు సంతానం. అయితే ఈమధ్య కాలంలో వెంకటరమణ భార్యపై అనుమానం పెంచుకోవమే కాకుండా తరచుగా ఘర్షణ పడుతుండేవాడు. ఈ నేపథ్యంలో ఒక నెల నుంచి రేవతి తన పుట్టింట్లో ఉండేది. రేవతి రాయచూరు మండలంలో కొత్తగా ప్రారంభం కానున్న షాపింగ్ మాల్‌లో నాలుగు రోజుల నుంచి అక్కడే పని చేసుకుంటోందది. అయితే బుధవారం రాత్రి ఆమె భర్త మాట్లాడాలని నమ్మించి పట్టణ శివార్లలోని రింగ్‌రోడ్డు వద్దకు తీసుకెళ్లాడు. అక్కడే ఇద్దరి మధ్య మాటా మాటా పెరగడంతో భర్త క్షనికావేశంలో రేవతి చున్నీతోనే గొంతు బిగించి హత్య చేసి చంపినట్లు వారు తెలిపారు. మీ బిడ్డను హతమార్చానని రేవతి తల్లిదండ్రులకు ఫోన్ చేసి అతనే స్వయంగా చెప్పడంతో వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి వారి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలు ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు బాబు గారే షూరిటీ



**చిన్నమండెం, నవంబర్ 16(ప్రభాతవార్త):** ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు బాబు గారే షూరిటీ అని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వండాడి, తూర్పుపల్లె గ్రామాల్లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు షూరిటీ అని చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీఉ మేనిఫెస్టో ఉన్న కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ఎన్నికలలో వైసీపీని ఓడించి భవిష్యత్తుకు భరోసా ఇచ్చే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ద్వంద్వ వైఖరి కారణంగా అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు తెలిపారు ఈ నాలుగన్నరేళ్లలో సర్వం కోల్పోయిన సామాన్య ప్రజలను అక్కున చేర్చుకొని వారికి కొండంత ధైర్యం ఇచ్చే విధంగా రూపొందించిన సంక్షేమమే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో అని ప్రజలకు తెలిపారు. హరిజన, గిరిజన, బీసీ, మైనార్టీ మహిళలపై హత్యాయత్నంలో డ్రగ్స్, మద్యం మాఫియాలో రౌడీయిజం, గుండాయిజం అక్రమాలు చేయడంలో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఆంధ్ర రాష్ట్రాన్ని నిలిపిన గొప్ప పాలకులు వైకాపా నాయకులు అని విమర్శించారు. అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి రాష్ట్రాన్ని నెట్టారని అన్నారు. మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మెజార్టీ ప్రజలు కోరుకుంటున్నారని రమేష్‌రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణ అధ్యక్షులు ఖాదర్‌వలి, చిన్నమండెం మండల అధ్యక్షులు బెల్లం నరసింహారెడ్డి, నాయకులు హరి, అమరనాథరెడ్డి, సంజీవరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, యూసుఫ్, దేవగోపాల్‌నాయుడు, చెన్నక్రిష్టారెడ్డి, సత్యారెడ్డి, గన్‌మెన్ రాజు, మల్లయ్య, ధర్మ, ఇంజేటి రమణ, కుమార్, వెంకట్రామిరెడ్డి, పలువురు నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**చిన్నమండెం, నవంబర్ 16(ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించారని మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌ఆలీఖాన్ అన్నారు. గురువారం చిన్నమండెం-2 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, పంచాయతీ సెక్రటరీ పద్మావతి, ఎంపీటీసీ రమేష్, సర్పంచ్ నజీర్‌అహ్మద్, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబు, వైసీపీ నాయకులు నిరంజన్‌రెడ్డి, సాదిక్, ఖదీర్, సజాద్, యహియాఖాన్, సుగతుల్లా, రమణ, బురాన్‌ఖాన్, కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



చిన్నమండెం, నవంబర్ 16(ప్రభాతవార్త): చిన్నమండెం జెడ్పీ హైస్కూల్‌లో గురువారం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు గ్రంథపాలకుడు ఆంజనేయులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా పాఠశాల హెచ్ఎం రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**గాలివీడు, నవంబర్ 16(ప్రభాతవార్త):** ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరిం చడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలో కేడం లక్ష్మయ్య తమ్ముడు వేణుగోపాల్‌కు మారుని వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నదని, దీనికంతటికీ కారణం ప్రభుత్వం అవలంబించే విధానాలేనని దుయ్యబట్టఆరు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గా వారు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని కానీ ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం వాటన్నిటినీ రద్దు చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వం ఒక పక్క విద్యుత్ చార్జీలను పెంచుతూ మరోపక్క నిత్యావసరాల ధరలను పెంచడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.20 వేలు, మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించడంతో పాటు నెలకు రూ.1500 కుటుంబంలోని ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శేషారెడ్డి, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, రామాంజుల్‌రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, ప్రతాప్‌రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో 150 కుటుంబాలు బాజాపాలో చేరిక



ప్రొద్దుటూరు నవంబరు 16 ప్రభాతవార్త: నియోజకవర్గ బాజాపా కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్‌కాలనీకి చెందిన సంచారజాతులకు చెందిన 150 కుటుంబాలు గురువారం బాజాపా తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా స్థానిక సుందరయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యకుమార్ మాట్లాడుతూ దేశంలోని సంచార జాతులకు వారిని ఏకం చేసేందుకు బలహీన వర్గాలకు చెందిన ప్రధాని నరేంద్రమోడీ సంచారజాతుల కమిషన్ ఏర్పాటుచేశారని తెలిపారు. అంతేకాకుండా కమిషన్ కొనసాగిస్తూ నీతి అయోగ్ ద్వారా సంచార జాతుల కమిషన్ కమిటీని ఏర్పాటుచేసి దేశంలోని వారి వివరాలను నమోదుచేసే ప్రక్రియ ప్రారంభించారు. తద్వారా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలులో లబ్దిచేకూరుతుందన్నారు , కేంద్ర ప్రభుత్వం సొంత ఇంటి కళ నెరవేర్చేందుకు 30లక్షల ఇళ్లకు నిధులు మంజూరు చేస్తే ప్రభుత్వం కనీసం మూడులక్షల ఇల్లు కూడా నిర్మించలేని పరిస్థితిలో ఉందన్నారు. ఇలాంటి పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బాజాపా అభివద్ధి కోసం కషిచేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ భూములు ఆక్రమణ అన్యాయమని తెలిపారు. ఆక్రమణకు గురైన భూములను ఎందుకు న్యాయపోరాటం చేసి సంచార జాతులకు బాజాపా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సంచార జాతుల రాష్ట్ర బాజాపా అధ్యక్షులు చంద్రశేఖర్, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు శ్రీనివాస మోర్చా, విజయలక్ష్మీ వంకదార నరేంద్రరావు, సుబ్రమణ్యం, కంబగిరి, లక్ష్మీనరసింహులు, ప్రభుకుమార్, శరత్‌బాబు, సంచార జాతుల నాయకులు గంగాధర్, సుందరయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీలు



**పులివెందుల, నవంబర్ 16, ప్రభాతవార్త :** పులివెందులలోని జడ్పీ ఉన్నత పాఠశాల (అహోబిళం)లో గురువారం స్వచ్ఛభారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయులు శాంతకుమారి, పద్మలింగారెడ్డి, లైబ్రేరియన్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఇన్‌ఛార్జి పదవి హరీష్‌కు ఇవ్వడం అన్యాయం



పులివెందుల, నవంబర్ 16, ప్రభాతవార్త : జనసేన పార్టీ పెట్టినప్పటి నుండి పులివెందుల నియోజకవర్గంలో పార్టీ తరపున ఎంతో మంది కష్టపడి పనిచేస్తున్నారని, వారిని గుర్తించకుండా ప్రజల్లో కనిపించని హరీష్ అనే వ్యక్తికి పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి ఏ విధంగా ఇస్తారని పులివెందుల జనసేన పార్టీ నాయకులు తుపాకుల చంద్రశేఖర్, యువరాజు, సాయికుమార్‌లు ప్రశ్నించారు. గురువారం పులివెందులలోని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ మెగా ఫ్యామిలీకి సంబంధించి వారు ఏ పార్టీకి మద్దతు ఇస్తారో ఆ పార్టీతో మేము పనిచేస్తూ పోతున్నామని, ప్రజారాజ్యం ఏర్పడినప్పటి నుండి కూడా ఆ పార్టీ అధినేత చిరంజీవితో పాటు మేము ఇక్కడ పులివెందుల నియోజకవర్గంలో పనిచేశామని తెలిపారు. అంతేకాకుండా జనసేన పార్టీ ఏర్పాటైనప్పటి నుండి కష్టపడి ఆ పార్టీకోసం పనిచేస్తూ ఉన్నామని జిల్లా కన్వీనరు సుంకర శ్రీనివాసులు మమ్ములను పట్టించుకోకపోవడం అన్యాయం అని అన్నారు. ఇటీవల పార్టీ నియోజకవర్గాలకు సంబంధించి ఇన్‌ఛార్జిలను నియమిస్తున్నారని మాకు తెలిసిందని, దీనికి సంబంధించి పులివెందుల నియోజకవర్గానికి ఇక్కడ ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాకుండా ఎక్కడో తిరుపతిలో ఉండే హరీష్‌కు పదవి ఇవ్వడం సబబు కాదన్నారు. పవన్ కల్యాణ్ ఎప్పటికీ మా మనసులో ఉంటారని, సీఎం నియోజకవర్గంలో మేము ఎంతో ఆటుపోట్లు పడుతూ పనిచేస్తున్నామని, ఇప్పటికైనా అధినేత పవన్ కల్యాణ్ మమ్మల్ని గుర్తించాలని కోరారు. మేము నాదెండ్ల మనోహర్‌ను కలవాలని ఆయన ఏపీకి ఫోన్ చేశామన్నారు. కానీ వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



వేంపల్లె, నవంబర్ 16, ప్రభాతవార్త : గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వేంపల్లె శాఖ గ్రంథాలయ అధికారిణి వనజకుమారి అన్నారు. వేంపల్లెలోని గ్రంథాలయంలో గురువారం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకున్నారు. విద్యార్థినులతో పుస్తక పఠన చేయించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నారు.

## ప్రయాణికులకు నరకం చూపిస్తున్న వేంపల్లె-రాయచోటి రోడ్డు



వేంపల్లె, నవంబర్ 16, ప్రభాతవార్త : వేంపల్లె-రాయచోటి రోడ్డు అటు వాహనచోదకులకు, ప్రయాణికులకు నరకం చూపిస్తోందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అల్లాబకాష్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వేంపల్లె-రాయచోటి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాయచోటి-వేంపల్లె-చాగలమర్రి రహదారిని జాతీయ రహదారి 440గా ప్రకటించి విస్తరణ పనులు చేపట్టిందన్నారు. ఈ రోడ్డు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో కొంత, రాయచోటి నియోజకవర్గంలో మరికొంత వస్తుందన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహన యజమానులు, డ్రైవర్లు, ప్రయాణికులు భయపడి పోతున్నారన్నారు. గమ్యానికి చేరుతామా లేదా అన్న సందేహం నెలకొంటోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చేందుకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో చక్రాయపేట నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**ప్రొద్దుటూరు, నవంబరు 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం అన్ని రంగాలలో అభివద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెదేపా ఇన్‌చార్జి జీవి. ప్రవీన్‌కుమార్‌రెడ్డి సతీమని మోనికరెడ్డి సోదరి హరితరెడ్డి తెలిపారు. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం పర్లపాడు గ్రామంలో ప్రొద్దుటూరు తెదేపా ఇన్‌చార్జి జీవి. ప్రవీన్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెదేపా ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపినీ చేశారు. నల్లదిమ్ము వెంకటసారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రాంరెడ్డి, ధనిరెడ్డి, అంకిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కమాలుద్దీన్, కసిరెడ్డి రామిరెడ్డి, కొండారెడ్డి, గుణాల వెంకటపతిరెడ్డి, విశ్వనాదరెడ్డి, గోపాల్‌రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జయరాముడు, చంద్రారెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి గాడిచర్లకు ఘన నివాలి



**ప్రొద్దుటూరు, నవంబరు 16 ప్రభాతవార్త:** పట్టణం రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటర మణయ్య గాడిచర్ల హరి సర్వోత్తమరావుల చిత్రపటాలకు కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి సుబ్రమణ్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమణయ్య గ్రంథాలయ అభివద్ధికి తమ అమూల్యమైన సేవలను అందించారని గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరిపోసి ఉద్యమ పితామహులుగా పేరుపొందారని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైమానిక దళ మాజీ ఇంజినీరు వెంకట కొండయ్య, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి మధుసూదనరావు, ఇబ్రంసాహెబ్, రవిబాబు, రవిచంద్ర, శ్రీనివాసులురెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన సమన్వయ కమిటి సమావేశం



**బద్వేలు, నవంబర్ 16 ప్రభాతవార్త :** తెలుగుదేశం , జనసేన నాయకుల సమావేశం గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్ రెడ్డి ,ఇన్‌చాఇర్జి రోశన్న, జనసేన పార్టీ నాయకులు బసివి రమేష్, ఇన్‌చార్జి నంద కిశోర్, కో ఆర్డినేటర్ మురళికృష్ణ, సమన్వయ కో ఆర్డినేటర్ తరుణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభ్యర్థి ఎవరైనా బద్వేలులో గెలుపునకు కృషిచేసి అనుకున్న లక్ష్యాన్ని నెరవేరుస్తామన్నారు. టీడీపీ, జనసేన సంయుక్తంగా పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేసి గ్రామాలలో పార్టీ అభివృద్ధికి పాటు పడుతామన్నారు. టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో త్వరలో మేనిఫెస్టో ప్రకటిస్తారని తర్వాత కార్యాచరణ ప్రకటించి ప్రజలలోకి వెళ్తామని ఇరుపార్టీలు నిర్ణయం తీసుకున్నారు. అయితే అభ్యర్థి గెలుపునకు కృషి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రజలలో ఆదరణ పొందేలా చేసుకుని అభ్యర్థిని గెలిపించేందుకు సమిష్టిగా పనిచేస్తామని వివరించారు. వైసీపీ చేసిన అరాచకాలు, ఆక్రమణలపై ప్రజలలోకి తీసుకెళ్లి వివరించడం జరుగుతుందన్నారు.

## అక్షరమే ఆయుధం

**బద్వేలు, నవంబర్ 16 ప్రభాతవార్త :** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు కలం ద్వారా అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని తెలపడమే జర్నలిస్టు ధ్యేయమని పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ గురుమూర్తి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆవాజ్ కమిటి ఆధ్వర్యంలో పత్రికా దినోత్సవం నిర్వహించారు. ప్రాణాలకు సైతం తెగించి సమాజ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పత్రికా మిత్రులందరూ సమాజంలో ఒక సమిధలా ముందుకు వెళుతున్నారన్నారు. ఆవాజ్ కమిటి నాయకులు సత్తార్ మాట్లాడుతూ అవినీతిని, దౌర్జన్యాలను, దోపిడీలను, అసాంఘీక కార్యక్రమాలను బట్టబయలు చేసి సామాన్య ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషిచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటి నాయకులు రసూల్, బాష, నాగార్జున, రమణయ్య, అల్లా బకాష్, రిపోర్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి లబ్ధి.. అందుకే మళ్లీ జగన్‌ను ఆదరించండి



**తంబళ్లపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:** గత నాలుగున్నర సంవత్సరాలుగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి కుటుంబానికి పలు రకాలుగా లబ్ధి చేకూరిందని కావునా మరోమారు సీఎంగా జగన్‌ను, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని గెలిపించాలని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర కోరారు. గురువారం గోపిదిన్నె సచవాలయంలో రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్‌కుమార్, ఎంఈవో త్యాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎంపీ అశోక్, ఏపీవో అంజనప్ప, సర్పంచులు సుధాకర్‌రెడ్డి, చిన్న రాయుడు, కార్యదర్శి నరసింహులు, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగు మందుల దుకాణాలు పరిశీలన

**దువ్వూరు, నవంబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన దువ్వూరులో గురువారం క్రిమి సంహారక మందులు అమ్మే దుకాణాలను మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణంలో ఉన్న ప్రతి మందుకు ఓ ఫాం ఉండాలని పేర్కొన్నారు. అలా లేకపోతే పురుగు మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మందులు విక్రయించే ముందు రైతులకు తప్పక బిల్లులు ఇవ్వాలని అప్పుడే రైతుకు, యజమానికి ప్రయోజనం ఉంటుందన్నారు. మందులు వాడిన తరువాత లోపాలు కనిపిస్తే తెలుసుకోవచ్చన్నారు. వ్యవసాయ నిబంధనల మేరకు పురుగు మందులు విక్రయించాలన్నారు. ఈ సందర్భంగా పలు రకాల మందులను సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

## ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు

**దువ్వూరు, నవంబరు 16, ప్రభాతవార్త:** మండలంలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందుతున్నాయని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చింతకుంట గ్రామ సచివాలయం పరిధిలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతుంట సచివాలయం పరిధిలో డీపీటీ పద్ధతిలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూ.29కోట్లు ఖర్చు చేశారన్నారు. నిరుపేదలకు వివిధ పథకాల ద్వారా వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నారన్నారు. సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు తీసుకెళ్లిన ఘనత సీఎం జగన్‌దే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గృహ సారథుల కన్వీనర్ శంకర్‌రెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ ఖాదర్‌బాషా, వైకాపా కన్వీనర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పశువుల సంరక్షణకు ప్రాధాన్యత : డీడీ రంగయ్య



**తంబళ్లపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలో జాతీయ పశువుల సంరక్షణకు పాడిరైతులు కృషి చేయాలని మదనపల్లి పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రేణుమాకులపల్లి పశువైద్యశాలలో జాతీయ పశువుల ఆరోగ్య సంరక్షణ, హెల్త్ కార్డులను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయ పశువుల సంరక్షణ ద్వారా అధిక పాల ఉత్పత్తితో పాటు సంరక్షణ భారం సులభతరంగా ఉంటుందన్నారు. అనంతరం కోటకొండ పంచాయతీలో పశువుల సంరక్షణపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట మండల పశువైద్యాధికారిణి సృజన, సహాయ పశువైద్య సిబ్బంది సుకన్య, శ్రీనివాసులురెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా అవకతవకలపై దష్టి పెట్టండి

కేవి.పల్లె, నవంబరు 16 ప్రభాతవార్త: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డికి మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి సత్కరించారు. ఈసందర్భంగా తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేవి.పల్లె గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఓటర్ల ముసాయిదాలోని అవకతవకలపై దష్టి పెట్టి డబుల్ ఎంట్రీ గ్రామంలో లేని వారు, కొత్త ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెదేపా కార్యాలయంలో తెదేపా శ్రేణులు, మండల అధ్యక్షులు, బూతు కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలతో గురువారం సమావేశమైయ్యారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే పేదల్ని ధనికులుగా మార్చడమే లక్ష్యంగా విజన్ 2047 రూపొందించి సంపద సష్టిస్తారు. పి-4 ఫార్ములా ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆదాయం పెంచే పూర్‌టురిచ్ ప్రణాళికను అమలు చేస్తారని అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీలోని సంక్షేమ పథకాల ద్వారా ఏపీలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.1,22,000ల ప్రయోజనాలు అందుతాయని ఇది ఇంటింటికి బాబు ఇచ్చే గ్యారెంటీ పథకాలని అన్నారు.

## మండలంలో సెంట్రల్‌టీంపర్యటన



పెద్దమండ్యం నవంబర్ 16 ప్రభాతవార్త మండలంలో కేంద్రప్రభుత్వం చేపట్టిన పథకాలఅమలును గురువారం సెంట్రల్ టీంబృందం పర్యటించి పరిశీలించింది.తురకపల్లెలో అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు.పెద్దమండ్యం సచివాలయంలో పెంక్షన్‌ల పంపిణీపె వివరాలనుఆరాతీశారు. పెద్దమండ్యంలో అమృత సర్‌చెక్‌డ్యాంలను పరిశీలించివాటిద్వారా ప్రజలకు రైతులకు ఉపయోగంగురించి అడిగితెలుసు కున్నారు.అవెన్యూప్లాంటేషన్‌లో చెట్లుచాలావరకూ చనిపోయాయని అన్నట్లుసమాచారం.అనర్హులుచాలా మంది పెంక్షన్లు తీసుకున్నట్లు గుర్తించడం జరిగిందని అనుమానం వ్యక్తంచేసి నట్లు తెలిసింది.అనంతరం మండలంలో వర్షాభావంలేదని చాలావరకుపంటలు వేసినట్లు లేదని తెలుస్తుందని భూములు చాలావరకూ బీడ్లుగాఉన్నట్లు గుర్తించారు.టీంఅభ్యులుఅంకుర్ దహియా, టెసుప్రకాష్,ఇందిరిదూబే,మనీత్‌సింగ్,మనోజ్‌కుమార్ రాఘవ్,అనురాగ్‌జైస్వాల్‌లుపాల్గొన్నారు.వీరితోపాటిఎంపిడివోశ్రీధర్,ఎపివోమురళి,వాటర్‌షెడ్‌చేర్మెన్ ఖాదర్‌బేగ్.ఈవోఆర్డీజనార్ధన,సర్పంచ్‌బాషా, తదితరులు ఉన్నారు.

## ఉచిత రేషన్‌వ్యానులకు ప్రధాని ఫోటో అతికించాలి



**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :** ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్‌వ్యానులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోటోలను అతికించాలని బిజెవైఎం జిల్లా అధ్యక్షులు వినోద్‌యాదవ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో పేద ప్రజలకు ఉచిత బియ్యం ప్రధాని నరేంద్రమోడీ పంపిణీ చేస్తూ అదే విధంగా నిరంతరం కొనసాగాలన్న లక్ష్యంతో ఐదేళ్ళు పొడిగింపు చేసిన నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9260 రేషన్‌వాహనాలపై డిసెంబర్ 2లోపు మోడీ ఫోటో అతికించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అధికారులకు మెమోరాండం అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు మా డిమాండ్‌ను స్వీకరించి ప్రధాని నరేంద్రమోడీ ఫోటోను రేషన్‌వాహనాలపై ఏర్పాటు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకేష్, జిల్లా కార్యదర్శులు బాలు, బిజెవైఎం నాయకులు శ్రీనివాస్, ప్రేమ్, భాను, శివ, బాలాజి పాల్గొన్నారు.

## బిటి కళాశాలలో రక్తదాన శిబిరం



**మదనపల్లెక్రైం, నవంబర్ 16 ప్రభాతవార్త :** బిటి కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ రక్తదానశిబిరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జి.ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. గురువారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రక్తదానం చేసి ప్రాణాప్రాయ స్థితిలో ఉండే మనిషికి బతికించినట్లు అవుతుందన్నారు. రక్తదానం చేయడం వల్ల మనిషి శరీరంలో నూతన రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్, మహాకార్య పౌండేషన్ వారి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్‌ప్రోగ్రామం అధికారి డాక్టర్ సిఎస్.శైలజ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేట అర్బన్ సిఐగా మద్దెయ్యఆచారి



**రాజంపేట అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త :** రాజంపేట అర్బన్ సిఐగా మద్దెయ్యఆచారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ నరసింహారావును విఆర్‌కు బదిలీ చేశారు. చిత్తూరు టూటౌన్ సిఐగా పనిచేస్తూ మద్దెయ్య ఇక్కడకు బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సిఐ మద్దెయ్యఆచారిని ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, అర్బన్‌స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

## గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ



**కురబలకోట, నవంబర్ 16 ప్రభాతవార్త :** కురబలకోట మండలంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భ్యాగంగా గురువారం చిత్తూరుజిల్లా గ్రంధాలయ అధ్యక్షురాలు నైనురు మధుబాల గ్రంధాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంధాలయ సేవలను, వారు ఏర్పాటు చేసిన చిత్రపటాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. బాలల దినోత్సవంన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి బి.చంద్రశేఖర్‌నాయక్, సిబ్బంది పద్మావతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా హాకీ టీమ్‌కు మిట్స్ విద్యార్థిని ఎంపిక

**కురబలకోట, నవంబర్ 16 ప్రభాతవార్త :** కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం ఎంబిఏ చదువుతున్న నాగలక్ష్మి హాకీ మహిళా జట్టులో జేఎన్‌టియు అనంతపూర్ ఇంటర్ యూనివర్శిటిలో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.యువరాజ్ తెలిపారు. ఇటీవల కలికిరిలో జరిగిన సెలక్షన్స్‌లో ప్రతిభ కనపరచి యూనివర్శిటి టీమ్‌కు ఎంపిక అయినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## పుల్లంపేటలో గ్రంధాలయ వారోత్సవాలు



**పుల్లంపేట, నవంబరు 16 ప్రభాతవార్త :** పుల్లంపేట మండల కేంద్రంలో గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ గ్రంధాలయ అధికారి సుబ్బరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయాన్ని ఉపయోగించుకుని విజ్ఞాన బాండాగారాన్ని పెంచుకోవాలన్నారు. గ్రంధాలయాల ద్వారా చదువుకుని ఉన్నతశిఖరాలను అదిరోహించినవారు ఎందరో ఉన్నారని ఆయన కొందరి పేర్లను చెబుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రంధాలయంలో వివిధ రకాలైన పుస్తకాలు ఉంటాయని, చిన్నపిల్లలకు, యువకులకు, వృద్ధులకు, విద్యార్థిని విద్యార్థులకు, రాజకీయ పాఠకులకు కావాల్సిన పలురకాల పుస్తకాలు ఈ బాండాగారంలో దొరకుతాయని, ప్రతిఒక్కరు గ్రంధాలయానికి వచ్చి గ్రంధాలయాన్ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రరి జయప్రకాష్, టీచర్ ప్రకాష్‌రాజు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకులో సహకార వారోత్సవాలు



**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :** ఈనెల 14నుంచి 20వ తేది వరకు అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా కోఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆశాఖ సీనియర్ ఇన్స్‌పెక్టర్ రఘునాధ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి సాంకేతిక అవగాహన తప్పదని డిజిటైజేషన్‌తోనే సంఘ సభ్యుల నుంచి సేవలు అందించగలమని తెలిపారు. సిఈఓ పివి.ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అనేక సాంకేతికలను అమలు పరచాలని బ్యాంకు పూర్తిస్థాయి కోర్‌బ్యాంకింగ్ వ్యవస్థను అమలు పరచాలని తెలిపారు. ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సదుపాయాలను బ్యాంకులో అమల పరిచామని, ఏటిఎం సేవలు ప్రారంభించి ఖాతాదారులకు రూపే కార్డులను అందజేస్తామని తెలిపారు. మొబైల్ బ్యాంకింగ్ సేవలపై రిజర్వుబ్యాంకు అనుమతికి పంపామన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్లు సుధారాణి, రవిచంద్రారెడ్డి, రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిలో సకల పథకాల రథసారధి సిఎం జగన్

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని పథకాలను సవ్యంగా అందజేస్తూ అందరి మన్ననలను పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని చియ్యవరం సర్పంచ్ విష్ణువర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో వై నీడ్ ఎపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. అదేవిధంగా డిబిటి, నాన్ డిబిటి ద్వారా 20.88 కోట్ల రూపాయల పైగా అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఎక్కడా వివక్షతకు తావులేకుండా విజయవంతంగా ఇచ్చిన హామీలను, ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, చంద్రరాజు, ముప్పాల హేమనవర్మ, సుధాకర్‌రాజు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, చెంచురెడ్డి, ఇఒపిఆర్‌డి నాగార్జున, పంచాయతి సెక్రటరి మహేష్, మల్లు క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలసి కట్టుగా పనిచేస్తే విజయం మనదే



**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :** ఇరుపార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు వచ్చే ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేస్తే విజయం ఖాయమని టిడిపి పార్లమెంటు జిల్లా ఇన్‌చార్జ్ జగన్‌మోహన్‌రాజు, జనసేన అధ్యక్షులు హరిప్రసాద్‌లు వెల్లడించారు. గురువారం పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలోని గంగోత్రి ఫంక్షన్‌హాలులో ఇరుపార్టీ జిల్లా నాయకులు కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. టిడిపి, జనసేన సమన్వయంతో పనిచేసి మిని మ్యాన్‌పేస్టులను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు కలసికట్టుగా పనిచేసి వైసిపి ప్రభుత్వాన్ని తరమికొట్టాలన్నారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ సజావుగా జరిగే విదంగా చూసుకోవాలని, రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకొని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యం అన్నారు. జనసేనపార్టీ నియోజకవర్గ కన్వీనర్ రాందాస్‌చౌదరి మాట్లాడుతూ అధికార దుర్వినియోగంతో పలువురిని అక్రమంగా అరెస్టు చేసి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని జగన్ రాక్షస పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్తీమద్యంతో ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, జనసేన అధ్యక్షులు హరిప్రసాద్, మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు చలపతినాయుడు, మదనపల్లె నియోజకవర్గ యువనాయకులు దొమ్మలపాటి యశశ్విరాజ్, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామచినబాబు, జనసేన నియోజకవర్గ కార్యదర్శి రాందాస్‌చౌదరి, మహేష్, రామాంజులు, దారం అనిత, టిడిపి నాయకులు సుధాకర్, నీలకంఠ, రఫి,ఇతర టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## బొప్పాయి పంట భలే..భలే..ఖర్చు తక్కువ - లాభం అధికం



**బి.కొత్తకోట, నవంబర్ 16 ప్రభాతవార్త :** బొప్పాయి సాగు రైతుల ఇంట సిరులు కురిపిస్తున్నాయి. సాగుకు ఖర్చు తక్కువ, పంట ఎక్కువ లాభాలు వస్తుండడంతో రైతులు బొప్పాయి పంట సాగుపై ఆసక్తి కనపరుస్తున్నారు. బొప్పాయికి అధికంగా డిమాండ్ ఉండడంతో అన్ని కాలాల్లో ఈ బొప్పాయి పంటను సాగు చేస్తున్నారు. బి.కొత్తకోట గ్రామాల్లోని పరిధిల్లో పంట పొలాల్లో బొప్పాయి సాగు ఈ ఏడాది ఎక్కువ విస్తీరణంలో సాగు చేపట్టారు. ఎకరం పొలానికి రూ.80వేలు ఖర్చు అవుతుంది. సంవత్సరానికి రెండు, మూడు సార్లు ఎరువులు, సేంద్రీయ ఎరువులతో పాటు ఆముదం పిండి, యూరియా, పోటాషియం వంటివి కూడా వేస్తారు. వీటికి సుమారు ఎకరాకు రూ.20వేలు ఖర్చు అవుతుంది. మొక్కలకు మందులు కలుపుకొని కొట్టడానికి కూలీలు,ఇతర ఖర్చులు కలిపి మరో రూ.15వేలు అదనంగా చివరకు పంటకు చేతికి అందేవరకు ఎకరాకు రూ.85వేలు ఖర్చు అవుతున్నట్లు గ్రామీణులు తెలిపారు. దిగుబడి బాగా వస్తే సుమారు సంవత్సరం మొత్తం మీద రూ.2.50లక్షలు ఆదాయం వస్తుందన్నారు. ఖర్చులు పోనూ రూ.1.50లక్షలు ఆదాయం మిగులుతుందని రైతులు చెబుతున్నారు. అయితే బొప్పాయి పంటలకు ఎక్కువ గాలి వీస్తే పంట పూర్తిగాపడిపోయి దెబ్బతింటుందన్నారు. ఈ పంటకు గురుకునేల ఎంతో ఉత్తమమైనదన్నారు. ఈ బొప్పాయి అమ్మేవారికి వ్యాపారంలో లాభాలు...తినేవాళ్ళకు ఆరోగ్యం దక్కుతుంది ఈ పంట వేసిన రైతులు కూడా లాభాల బాటలో పయనిస్తున్నారు.

## వంద పడకల ఆసుపత్రి భవనం పరిశీలన



**పీలేరు, నవంబరు 16 ప్రభాతవార్త:** పట్టణంలో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు ప్రజల చిరకాల కల నెరవేరిందన్నారు. పీలేరు ఆసుపత్రి వల్ల పీలేరు పుంగనూరు, చంద్రగిరి నియోజకవర్గాల మండలాలకు కూడా వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈకార్యక్రమంలో జీవి.రాకేష్‌రెడ్డి, సర్పంచి జీనత్‌షఫీ, నాయకులు ఉదయ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శం అరుళయ్య



**కడప వైద్యవిభాగం, నవంబరు 16, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ బిషప్ అరుళయ్యను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన సేవలు చేయాలని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ ఫాదర్ ఆరోగ్య స్వామి, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు ఎం.ప్రసాద్ అన్నారు. అరుళయ్య 93వ జయంతి సందర్భంగా ఆయన నిర్మించిన సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిషప్ అరుళయ్య సేవలు మహా సంద్రంతో సమానమని ఆయన కడప చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ఎన్నో విస్తృతమైన సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత పర్యాటక సంస్థ జిల్లా కన్వీనర్ జ్యోతి జార్జి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అమీర్‌బాబు



**కడప వైద్యవిభాగం, నవంబరు 16, ప్రభాతవార్త:** కడప తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు గురువారం మత గురువు మౌలానా సయ్యద్ అబ్దుల్ అహ్మద్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్ఐడీఏను సందర్శించిన ఈఈఐ శిక్షణాధికారులు



**జమ్మలమడుగు, నవంబరు 16, ప్రభాతవార్త:** వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థ ఈఈఐలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు శిక్షణ కార్యక్రమంలో వాతావరణ పరిస్థితుల్లో మార్పుల ప్రభావంపై ఈఈఐ డైరెక్టర్, డా.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి పలు అంశాలను పరిశీలించినట్లు శిక్షణలో పాల్గొన్న ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పంట సాగు చేసే భూముల్లో విస్తారంగా పరిశ్రమలు నెలకొల్పడం తద్వారా ధ్వని కాలుష్యం, వాయు కాలుష్యం అలాగే విష కాలుష్యం అవుతోందని విస్తారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగిపోయి పెద్ద వృక్షాను తీసివేసి అందులో పెద్ద పెద్ద భవన నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. ఈ తరుణంలో వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని తద్వారా సకాలంలో వర్షాలు కురవని పరిస్థితి ఉందన్నారు. కావునా వాతావరణాన్ని కాలుష్యం చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్రీడా డైరెక్టర్ డా.వి.కె.సింగ్ అనేక విషయాలు వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాస్త్రవేత్త డా.కె.శివశంకర్, ఈఈఐ ప్రొఫెసర్లు డా.ప్రీతి, డా.వసంత, డా.ప్రవీణ్, సిబ్బంది, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన శిక్షణాధికారులు పాల్గొన్నారు.

## 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**పెండ్లిమర్రి, నవంబరు 16, ప్రభాతవార్త:** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం నందిమండలం శాఖా గ్రంథాలయంల చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 1, 2, 3 స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఈనెల 20వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారిని జి.శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## సపలమ్మ గ్రామదేవత కోళ్ల దేవర మహోత్సవానికి హాజరైన సుగవాసి ప్రసాద్‌బాబు



**చిన్నమండెం, నవంబర్ 16(ప్రభాతవార్త :** చిన్నమండెం మండల కేంద్రంలోని బలిజపల్లెలో దశాబ్దాల చరిత్ర కలిగిన సపలమ్మ గ్రామదేవత దగ్గర జరిగే కోళ్ల దేవర మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రసాద్‌బాబు ప్రారంభించారు. గ్రామస్తులు ప్రసాద్‌బాబు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శంకర, మలిరెడ్డి, సిద్దయ్య, జనార్ధన, నరసింహులు, బాలాజీ, శివ, నాగభూషణ, వెంకటరమణ, కరుణాకర్, వేణుగోపాల్, లక్ష్మీరెడ్డి, నాగరాజ, జయన్న, ఉత్తన్న, వెంకటస్వామి, కృష్ణారెడ్డి, వేణు, శ్రీనివాసులు, వెంకటరమణ, మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, తౌహిద్‌ఖాన్, తాజుద్దీన్‌ఖాన్, సైఫుల్లాఖాన్, తంజీర్‌ఖాన్, షాబుద్దీన్‌ఖాన్, బడిశెట్టి రవి, చెన్నక్రిష్ణనాయుడు, ముని తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను ఆధునీకరిస్తాం



**పీలేరు, నవంబరు 16 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శాఖా గ్రంథాలయాలకు రూ.30కోట్లు బకాయిలు రావాల్సి ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు ఎన్.మధుబాల తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల పర్యవేక్షణలో భాగంగా ఆమె రాష్ట్ర గ్రంథాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డితో కలిసి గురువారం సాయంత్రం పీలేరు శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 71 గ్రంథాలయాలకు కార్పోరేషన్లు , మున్సిపాలిటీలు, పంచాయతీల నుంచి సెస్సు రూపంలో వసూలు చేసిన రూ.30కోట్లు మేరకు అందాల్సి ఉందన్నారు. అందులో కనీసం రూ.10కోట్లు మేర బకాయిలు వచ్చిన గ్రంథాలయాలను ఆధునీకరిస్తామన్నారు. ఈ బకాయిలన్నీ ఆయా పంచాయతీల ద్వారా రావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి శర్మ, అమరనాధ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో వైభవంగా అయ్యప్ప పడిపూజ



**రాజంపేట అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త** : రాజంపేట పట్టణం జాతీయ రహదారిలో మణికంఠనగర్‌లో వెలసిన అయ్యప్ప ఆలయంలో గురువారం మండల పూజ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. మండల పూజ రోజే ఆలయంలో కాశీపురాధీశ్వరి అన్నపూర్ణదేవి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. విగ్రహప్రతిష్ఠ అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రధాన పురోహితుడు రఘుస్వామి, ఆలయ పురోహితుడు కాళిచరణ్ ఆధ్వర్యంలో జరిగింది. అంతకుముందు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొని అయ్యప్ప విగ్రహప్రతిష్ఠకు శరణుఘోష వినిపించారు. విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి హాజరై అర్చకుల ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయ ధర్మకర్తలమండలి ఆకేపాటి, పోలా శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, సౌమ్యనాథస్వామి ఆలయ మాజీ ఛైర్మన్ సౌమిత్రిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాత్రి అయ్యప్ప మండల పూజ ప్రారంభం నేపథ్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప భక్తుల శరణుఘోష మధ్య పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. పడిపూజలో భాగంగా పవిత్ర పదునెట్టాంబడిని పూలతో అలంకరించి 18 కలశాలకు శాస్త్రోక్తంగా పురోహితులు కృష్ణ, కాళిచరణ్, ఆలయ గురుస్వామి సత్యనారాయణలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప పవిత్ర పదునెట్టాంబడికి కర్పూరహారతిని స్వామియే శరణం అయ్యప్ప శరణుఘోష మధ్య సమర్పించారు. 18 పడిగట్లపై కర్పూరం వెలిగించిన వెంటనే అయ్యప్ప భక్తులు దిక్కులు పక్కటెల్లేలా శరణుఘోష ఆలపించారు. పడిపూజ, రాత్రి బిక్ష దాత కావుటూరి మణి ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం తుపాకుల ఓబులేశు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పాల ప్రకాష్, కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, దాము ఆచారి, కొత్తపల్లె నాగరాజు, ఆదినారాయణ, రమేష్‌బాబు, సుధా, గురుస్వాములు మేకవారిపల్లె నారాయణ, పొత్తపి రమణ, వెంకటసుబ్బయ్యఆచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప భజన ఘనంగా జరిగింది. మధ్యాహ్నం, రాత్రి అయ్యప్ప భక్తులకు ఆలయంలో బిక్ష ఏర్పాట్లు చేశారు.

## వైసిపి అవినీతి అరాచకాలపై ఉమ్మడిపోరు




**రాజంపేట అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త** : అధికార వైఎస్‌ఆర్‌పార్టీ అవినీతి అరాచకాలపై తెలుగుదేశంపార్టీ, జనసేన కలిసి ఉమ్మడిగా పోరాటం చేసేందుకు పిలుపునిచ్చాయి. నియోజకవర్గస్థాయిలో 2 పార్టీల నేతలు అధికారపార్టీ అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేసేందుకు పిలుపునిచ్చాయి. గురువారం స్థానిక న్యూఆంధ్ర కళ్యాణమండపంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త అతికారి దినేష్, టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్‌రాజు, తెలుగుదేశంపార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు, సీనియర్ నేత యెద్దల సుబ్బరాయుడులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జగన్‌రాజు మాట్లాడుతూ ప్రజల్లో జనసేన, టిడిపి విధానాలను ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇరుపార్టీలు కలిసి పనిచేసి విజయ దుందుబి మోగించాలని పిలుపునిచ్చారు. చెంగల్‌రాయుడు మాట్లాడుతూ 2 పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రాష్ట్రానికి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వం ఎంత అవసరమో తెలియజేయాలన్నారు. జనసేన నేత అతికారి దినేష్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా 2 పార్టీలు కలిసి పోరాటం చేయడం ద్వారా ఊహించని ఫలితం వస్తుందన్నారు. ఉమ్మడిపోరు విజయానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు అనసూయమ్మ, అద్దెపల్లె ప్రతాప్‌రాజు, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సుండుపల్లె, వీరబల్లె అధ్యక్షులు సుబ్బనరసయ్యనాయుడు, నరసింహారెడ్డి, రెడ్డప్ప, భానుగోపాల్‌రాజు, పట్టణ కార్యదర్శి అబూబకర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పోలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక వైసిపి కార్యాలయంలో మండలంలోని అనారోగ్య బాధితులకు చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అవసరమని అన్నారు. అదేవిధంగా నిరుపేదలైన బాధితులు ముఖ్యమంత్రి సహాయనిధితో కుటుంబ పోషణ, వైద్య సదుపాయాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పాల హేమనవర్మ, నిమ్మకాయల మోహన్‌రెడ్డి, ఆర్‌వి రమణ, భరత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం కోసం ఆర్థిక సహాయం చేసిన మానవతా సంస్థ



**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:** కష్ట సమయంలో ఉన్న వారిని ఓదార్చి మానవతా సంస్థ ద్వారా ఒక్క కన్నీటి బొట్టునైనా ఆపగలగాలని మానవతా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని అధ్యక్షులు చింతల రెడ్డి వెంకటరామిరెడ్డి, ఛైర్మన్ అరుమాటి శివగంగిరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు కొన్ని రోజుల క్రితం జరిగిన దీపావళి పర్వదినం రోజున పట్టణంలోని కొత్తపేట, రామాపురం ధర్మారెడ్డివీధికి చెందిన రాజమ్మ సహదేవరెడ్డిలు గేదెలకు ఏర్పాటు చేసుకున్న పశుగ్రాసంపై పటాకులు మెరుగులు పడడంతో పశుగ్రాసం దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ మేరకు బాధితుల కష్టాలు గమనించిన మానవతా సంస్థ వారికి రూ.10వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా గౌరవ సలహాదారులు వెంకట రమణ, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, కోఛైర్మన్ షకీల్, మాజీ అధ్యక్షులు కనపర్తి శివశంకర్‌రెడ్డి, గుండ్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## రాయచోటిలో సందడి చేసిన యాంకర్ అనసూయ



**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:** రాయచోటి పట్టణంలో యాంకర్ అనసూయ సందడి చేశారు. గురువారం ఎంజీఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆమె వచ్చారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యాజమాన్యం ఆమెకు స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ రాయచోటి రావడం ఆనందంగా ఉందని అలాగే షాపింగ్ మాల్ యాజమాన్యానికి ఆమె అభినందనలు తెలిపారు. అనసూయను చూసేందుకు పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చారు.

## అధికారులు సహకరించినపుడే అభివృద్ధి సాధ్యం




**గోపవరం, నవంబర్ 16 ప్రభాతవార్త ;** ఆయా శాఖల అధికారులు సహకరించినపుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని మండలాధ్యక్షురాలు ధనలక్ష్మి జడ్‌పిటీసి జయరామిరెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయపు సభాభవనంలో గురువారం మండల సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. వెంటనే కరువు మండలంగా ప్రకటించాలన్నారు. మౌళిక సదుపాయాల ఏర్పాటు విషయంలో అదికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇప్పటికే పైర్ల సాగుకు అవసరమైన నీరు లేక కొన్ని గ్రామాలల్లో రైతులు సాగు చేసిన పైర్లు ఎండిపోయాయన్నారు. ఈ విషయం పైన ఉన్నతాదికారులు పరిశీలించి రైతులను ఆదుకోవాలన్నారు. ఎంఎస్‌ఓ నాగరాజ, తాహశీల్తారు దామోదర్‌రెడ్డి, ఎపిడిఓ షేక్ హసీనాలు మాట్లాడుతూ ప్రజలకు ఏర్పడే సమస్యలను ఎప్పటికప్పుడు పరిస్కరీస్తూన్నామన్నారు. అదే విదంగా ప్రభుత్వ పధకాలను అర్హులకు అందేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖాది కారులు కార్యదరు ్శలు సర్పంచులు ఏఓ పద్మావతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలీస్తూన్న ట్రాక్టర్‌ను సీజ్

**చాపాడు, నవంబర్ 16 ప్రభాతవార్త ;** అక్రమంగా ఇసుకను తరలీస్తూన్న ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ మైనుద్దీన్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎపి04టిఎక్స్8881 అనే నెంబరు గల ట్రాక్టర్ అక్రమంగా ఇసుకను తరలీస్తుండగా అదుపులోకి తీసుకొన్నామన్నారు. అదే విదంగా పామయ్య అనే డ్రయివర్‌ను కూడా అదుపులోకి తీసుకొన్నామన్నారు. అనుమతి లేకుండా కుందూ నది నుంచి ఇసుకను తరలీస్తూండగా ట్రాక్టర్‌ను స్వాదీనం చేసికొని కేసు నమోదు చేసామన్నారు.

## పులివెందులలో తెదేపా బలాన్ని చూసి భయపడే బీటెక్ రవి అరెస్టు



**పులివెందుల, నవంబర్ 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాజ్యాంగ ప్రజాస్వామ్య ప్రభుత్వం లేదని, జగనాసుర ప్రభుత్వం ఉందని, జగన్‌మోహన్‌రెడ్డికి కేవలం ప్రజాస్వామ్యబద్దంగా వచ్చే పదవి కావాలని, కానీ ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలించడం మాత్రం అవసరం లేదని జిల్లా తెదేపా అధ్యక్షుడు లింగారెడ్డి అన్నారు. బీటెక్‌రవి ఆకస్మిక అరెస్టు నేపథ్యంలో పులివెందుల పట్టణంలోని తెదేపా కార్యాలయంలో గురువారం జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్, బద్వేలు ఇన్‌ఛార్జి రితేష్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అక్రమ, దౌర్జన్యం వైకాపా ప్రభుత్వ పాలనలో కొనసాగుతున్నాయన్నారు. ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి భయపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాన్నారు. పులివెందుల నియోజకవర్గంలో బీటెక్ రవిని జైలులో పెట్టకుంటే గెలవలేని స్థితికి జగన్ పరిస్థితి వచ్చిందనడానికి మొన్న బీటెక్ రవిని అరెస్టు చేసిన విధానమే ఇందుకు నిదర్శనం అన్నారు. చిన్నచిన్న విషయాలకే కేసులు పెట్టడం వాటిని నాన్‌బెయిలబుల్ కేసులుగా మార్చడం తగదన్నారు. 10నెలల కిందట కేసు నమోదు చేసి ఉంటే అప్పటి నుండి ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. రోజూ ప్రజల్లోనే ఉంటూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్న రవి అందుబాటులో ఇన్నిరోజులు లేరని పోలీసులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ధర్నా చేసిన సమయంలో ఏఎస్పైకి గాయాలయ్యాయని చెప్పడం చూస్తే ఇవి అక్రమ కేసులని అర్థం అవుతోందని అన్నారు. సీఎంని కానీ, వారి కుటుంబ సభ్యులను ఏమన్నా విమర్శిస్తే వారి ఆస్తులు జప్తు చేస్తామని డీజీపీ అనడం అతని అధికార దుర్వినియోగానికి నిదర్శనం అన్నారు. అలా అయితే కొడాలి నాని, అంబటి రాంబాబుల ఆస్తులు జప్తు చేయాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపైన 43కేసులు ఉన్నాయని, వాటిలో 11కేసుల్లో 40వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఛార్జిషీటు వేసినా పదేళ్లుగా కోర్టు విచారణకు వెళ్లకుండా ఉండటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మాజీమంత్రి వైఎస్ వివేకా హత్యకేసు జగన్ కోరుకున్న విధంగానే కోర్టు ద్వారా సీబీఐ విచారణ జరుగుతోంటే నేడు సీబీఐ విచారణను కూడా నాలుగేళ్లుగా అడ్డుకుంటున్నది ఎవరు అన్నారు. ఎన్నికల సమయం వచ్చిందని, ఇక మూడు నెలల్లో చాప చుట్టుకుని వెళ్లే సమయం వచ్చిందన్నారు. ఇంతకు అంత అనుభవించాల్సి వస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తనయుడు రామిరెడ్డి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, శివమోహన్‌రెడ్డి, కంచిరెడ్డి, ఖాసిం, ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దరంగాపురంలో ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలి



**పులివెందుల రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సీఎం కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వైకాపా జెండా ఎగురవేశారు. వివిధ పథకాల ద్వారా ప్రజలకు రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఇందుకు సంబంధించి బోర్డింగ్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషక్షర్, కౌన్సిలరు చంద్ర, నాయకులు రాజుల పురుషోత్తం, వి.రామక్రిష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వి.రామలక్ష్మణ్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, వి.రామమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, దాదావల్లి, వాసు, మహేష్, ఫక్రుద్దీన్, మహబూబ్‌బాషా, సచివాలయ కన్వీనర్లు పవన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. వేంపల్లెలో : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మండల కన్వీనరు చంద్ర ఓబుళ్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. గురువారం వేంపల్లె మండలంలోని తాళ్లపల్లె సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సచివాలయాల పరిధిలో ఆయా పథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైకాపా కన్వీనరు చంద్ర ఓబుళ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ వినని, చూడని విప్లవాత్మక పాలనలో సీఎం జగన్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి పౌరుడికి సంక్షేమ ఫలాలను అందజేశారన్నారు. అలాగే ఎలాంటి అవినీతికి తావివ్వకుండా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలో లబ్ధిదారుని ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, సర్పంచి విజయకుమారి, సచివాలయ కన్వీనరు రామశేఖర్‌రెడ్డి, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే తెదేపా- జనసేన పొత్తు

**పీలేరు, నవంబరు 16 ప్రభాతవార్త:** తెదేపాపై వైకాపా నాయకులు దుష్ప్రచారం మానుకోవాలని తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి, నియోజకవర్గ బాద్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి వైసీపీ నాయకులపై తీవ్రంగా ధ్వజమెత్తారు. స్థానిక తెదేపా కార్యాలయంలో తెదేపా-జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన కిశోర్‌కుమార్‌రెడ్డి, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, నియోజకవర్గఇన్‌చార్జి దినేష్ , తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భగా కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వలంటీర్లతో జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు బాగున్నాయా ప్రభుత్వం తీరు బాగుందా మ ళ్లీ జగన్ రావాలి మీకు నచ్చితే ఫింగర్ పెట్టండి అంటూ వేలిముద్రలు సేకరించడం జగన్‌మోహన్‌రెడ్డి పిచ్చి తారాస్థాయికి చేరిందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పరిరక్షణ కోసమే తెదేపా జనసేన పొత్తుతో ప్రజల్లోకి వెళ్లాలని ఇక వైసీపీ మోసపూరిత కుట్రలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో 2500 ఓట్లు డబుల్ ఎంట్రీలు ఉన్నాయని సంబంధిత అధికారులు వాటిని తొలగించాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు వైసీపీకి ఓటు వేసే పరిస్తితి లేదని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు భయ బ్రాంతులకు గురిచేసి దొంగ ఓట్లు వేసుకునే పరిస్థితి దిగజారడం ఏంటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో తెదేపా- జనసేన నాయకులు, కార్యకర్తలు అబిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈర్ష్యద్వేషాలు విడనాడి భక్తి భావాలు పెంపొందించుకోవాలి



**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:** సమాజంలోని ప్రజలు ఈర్ష్య ద్వేషాలు విడనాడి భక్తి భావం పెంపొందించుకోవాలని అన్నదానం పవిత్రమైందని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం శుద్దలవాండ్లపల్లె రోడ్డులోని అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం జనసేన పార్టీ నాయకులు అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రమేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి అయ్యప్ప స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి యొక్క మహిమలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ వ్యవస్థలో ఔట్‌సోర్సింగ్ విధానం సరికాదు




**ప్రొద్దుటూరు అర్బన్ నవంబరు16,ప్రభాతవార్త.** బ్యాంకింగ్ వ్యవస్థలో ఔట్‌సోర్సింగ్ విధానం సరికాదని ప్రొద్దుటూరు బ్యాంకు ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటి సెక్రకటరి గంగాసుధాకర్ వ్యతిరేకించారు. స్థానిక జిన్నారోడ్‌లోని కెనరాబ్యాంకు వద్ద ఏఐబిఈఏఆధ్వర్యంలో ప్రొద్దుటూరు బ్యాంకు ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటి వారు నిరసన తెలిపారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ విధానంను తీసుకురావటం మంచిది కాదని, యూనియన్ లేకుండా చర్యలు తీసుకుంటామని, యూనియన్ ఉంటే టైంమేనేజ్‌మెంట్, హక్కులు, జీతాలు పెంపు, సెలవులు సాధనకు పోరాడుతామనిఅన్నారు. యూనియన్ రూపుమాపే చర్యలు తీసుకుంటారని అన్నారు. అర్హతలేనివారికి బ్యాంకుల్లో ఉద్యోగాలు కల్పించటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ కమిటి సభ్యులు సుభాన్, గౌతం ,ప్రవీణ్, కిరణ్‌కుమార్, ప్రభాకర్, సుజిత, హరి తదితరులు పాల్గోన్నారు.

## రేషన్ వాహనాలపై దేశ ప్రధాని ఫొటో ముద్రించాలి

**కడప కార్పొరేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పేదలైన ప్రతి ఒక్కరికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ అన్నారు. కరోనా సమయం నుంచి పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తూ మరోసారి ఈ కార్యక్రమానికి ఐదు సంవత్సరాలు దేశ ప్రధాని మోదీ పొడిగించడం మంచి పరిణామమన్నారు. జగన్ సర్కార్ మాత్రం పేదవారిని పట్టించుకోలేదని విమర్శించారు. గురువారం కడప నగరంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తున్న 9260 రేషన్ వాహనాలకు అందించిన రాయితీలో 60% కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ వాహనాలపై డిసెంబరు 2లోపు దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, జిల్లా ఆర్టీఐ సెల్ కన్వీనర్ మహేష్, జిల్లా ట్రెజరర్ శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఈశ్వర్, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## పెరాలసిస్ బాధితునికి ఆర్థిక సాయం



**ఓబులవారిపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:** మంగళంపల్లి హరిజనవాడకు చెందిన నగతోటి పెంచలయ్య కుమారుడు పెరాలసిస్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి వెంటనే స్పందించి రూ.25వేలు చెక్ రూపంలో సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయనను బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, ముక్కవారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్, పలవాంరెడ్డి శ్రీను, కోనేటి వెంకటయ్య, పలవా రెడ్డి మల్లికార్జున, యానాదమ్మ, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే

**ఓబులవారిపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:** ఏపీకి జగన్ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని గాదెల పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు హాజరై జగన్ చేసిన సేవా కార్యక్రమాలు అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో చేసిన మాజీ సీఎం సంక్షేమ పథకాలు ప్రస్తుతం చేస్తున్న నవరత్నాలు మేనిఫెస్టోలో ఉన్న హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తున్న సీఎం ఏపీకి ముఖ్యమంత్రిగా అవసరమని ఆయన తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు కల్పించి గ్రామాల అభివృద్ధి బాట పట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, స్తానిక వైసీపీ నాయకులు కొమ్మూరు బాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కొమ్మూరు శంకర్‌రెడ్డి, నరసింహులు, కృష్ణయ్య, జనార్ధన్, జేసీఎస్ కన్వీనర్ అమరేశ్వరరెడ్డి, సర్పంచు నరసమ్మ, సచివాలయ అధికారులు, సిబ్బంది వెంకటమ్మ, సుకుమార్, ఎంపీడీవో విజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఖాళీలు విద్యాభివృద్ధికి ఆటంకం

**ప్రొద్దుటూరు అర్బన్,నవంబరు16,ప్రభాతవార్త:** విద్యావిధానంలో ఉపాద్యాయుల ఖాళీలు ఉండటం విద్యాభివృద్ధికి ఆటంకం అని ఉపాధ్యాసంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి గురవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 10 లక్షల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని నీతిఅయోగ్ విడుదల చేసిన సాత్‌నివేధిక తెలిపిందన్నారు. అన్ని వ్యవస్థలలోకి విధ్యావ్యవస్థ ముఖ్యమైనదని విధ్యతోనే అభివృద్ధి కావున దీంతో దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టని తెలిపారు. కేంద్రం తగు చర్యలు తీసుకొని భర్తి చేయాలని కోరారు. మన రాష్ట్రంలో కూడా అనేక ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తి చేయకుండా నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తున్నారని అన్నారు. 117 జిఓ కారణంగా ఉపాధ్యాకొరత తీవ్రంగా ఉందని అన్నారు. కావున కేంద్రం రాష్ట్రాలు ఉపాధ్యాఖాళీలను వెంటనే భర్తి చేసి విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు పాటు పడాలని కోరారు.